◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

NEED24 NEWS
हर ख़बर, हर शहर

నీడ్ 24 న్యూస్

ప్రతి వార్త, ప్రతి నగరం

◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

DIGITAL E-PAPER

PRGI APPLICATION UNDER PROCESS
Application No. T/GJ/2026/0619/2304/1577

GST
GSTIN 24CINPG0564Q1ZT

UDYAM REGISTERED
UDYAM-GJ-14-0003714

◆ DIGITAL NEWS NETWORK ◆
భారత విశ్వసనీయ బహుభాషా డిజిటల్ న్యూస్ నెట్‌వర్క్
11+ Languages | 24×7 Live | e-Paper Daily

మా App డౌన్‌లోడ్ చేయండి
Download on the App Store
GET IT ON Google Play

www.need24.digital
info@need24.in
+91 98700 06472
FOLLOW US:

తేజ్ | సటీక్ | నిష్పక్ష | జనహిత్ మే | సచ్ కీ ఆవాజ్ | జన-జన్ కీ ఆవాజ్ | నిడర్ పత్రకారిత

TELANGANA | నీడ్ 24 న్యూస్ · ప్రతి వార్త, ప్రతి నగరం | 22 November 2026

జీకే వీధి సర్పంచ్ బరిలో పసుపులేటి నాగమణి గొలుసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని జీకే వీధి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో కూటమి బలపరిచిన అభ్యర్థిగా పసుపులేటి నాగమణి నిలిచారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మద్దతుతో ఆమె ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు.ఈ సందర్భంగా తనకు కేటాయించిన గొలుసు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామ ప్రజలు తనకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరారు.

— Reporter Lammasingi Raju

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా జీకే వీధి ఎంపీటీసీ బొబ్బిలి లక్ష్మణ్ రావు కృతజ్ఞతలు



ఎంపీటీసీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆదరించిన ప్రతి ఓటరుకు బొబ్బిలి లక్ష్మణ్ రావు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటానని చెప్పారు. పదవి ద్వారా ప్రజలకు మరింత చేరువై సేవలందించడమే తన లక్ష్యమని బొబ్బిలి లక్ష్మణ్ రావు వెల్లడించారు.

— Reporter Lammasingi Raju

ఉండండి- గెలుపే లక్ష్యంగా ఓటర్లతో మమేకం అవ్వండి



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని, ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.శుక్రవారం సర్పంచ్ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో ఏవైనా అభ్యంతరాలు, నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకుంటే సంబంధిత రిటర్నింగ్ అధికారికి (ఆర్వో) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా గొడవలకు దిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా సంబంధిత ఎస్సై లేదా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. కౌంటింగ్ సమయంలోనూ అభ్యర్థులు, ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి ప్రతి అంశాన్ని నిశితంగా గమనించాలని పేర్కొన్నారు. ఎన్నికలకు మిగిలిన ఈ నాలుగు రోజులు అభ్యర్థులకు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, కంబదూరు మాజీ సర్పంచ్ శ్రీరాములు, దండా వెంకటేశులు సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

— Kande Linga Prasad

పాలకుర్తిలో గిరిజన సంఘాల భారీ నిరసన.. రాజీవ్ చౌరస్తాలో ధర్నా!



పాలకుర్తి: జనగామ జిల్లా పాలకుర్తిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ నాయకులు చేసిన గుడికుంట్ల తండా సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గిరిజన సంఘాలు కదంతొక్కాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజన ముఖ్య నాయకులు పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో భారీ ధర్నాకు దిగారు. ప్రజాప్రతినిధిపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జనగామ జిల్లా పాలకుర్తి కేంద్రంలో గిరిజన సంఘాల నిరసనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గుడికుంట్ల తండా సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్‌పై జరిగిన దాడి ఘటనపై గిరిజన నేతలు భగ్గుమన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన గిరిజన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సర్పంచ్ మహేందర్ నాయక్‌పై దాడి చేసిన బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

గిరిజన ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నిరసనకారులు కోరారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం తామంతా ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ ఘటనను రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించిన నేతలు.. సర్పంచ్‌కు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపేది లేదని తేల్చి చెప్పారు.

— Bommeraboina Hareesh, Warangal

వరంగల్: ఇది అడివా.. ఆసుపత్రా?వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి పరిస్థితి.



వరంగల్: ఇది అడివా.. ఆసుపత్రా?

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఓ వృద్ధుడి దీనస్థితి కలచివేస్తోంది. వారం రోజులుగా వెయిటింగ్ హాల్లోనే ఉన్న ఆయనకు కనీసం బెడ్, వైద్యం, తాగునీరు కూడా అందడం లేదని తోటి రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యంతో కదల్లే ని స్థితిలో ఉన్న వృద్ధుడు మలమూత్రాలతో తడిసిన దుస్తుల్లో దీనంగా కనిపిస్తున్నాడు. ఇప్పటికైనా ఆస్పత్రి అధికారులు స్పందించి ఆయనకు వైద్యం, సంరక్షణ అందించాలని పలువురు కోరుతున్నారు.

— Bommeraboina Hareesh, Warangal

జనగామ జిల్లా పాలకుర్తిలో ఉద్రిక్తత నెలకొంది...



పాలకుర్తిలో ఉద్రిక్తత

జనగామ జిల్లా పాలకుర్తిలో ఉద్రిక్తత నెలకొంది. సర్పంచ్ మహేందర్ నాయక్ నాయకుల దాడికి నిరసనగా గిరిజన సంఘాలు ఆందోళన చేసేందుకు సన్నద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీస్ బలగాలను రాజీవ్ చౌరస్తాలో మోహరించారు. MLA క్యాంపు కార్యాలయం ముట్టడిని అడ్డుకుంటున్నారు. పలువురు సంఘాల నేతలను అదుపులోకి తీసుకున్నారు.

— Bommeraboina Hareesh

జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బంద్ ప్రకటన



కొడకండ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం బంద్

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ పొన్నం వెంకన్న ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి వ్యాపార, విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

— Bommeraboina Hareesh

మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద వృద్ధుల అవస్థలు..



మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద వృద్ధుల అవస్థలు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి గేటు ముందు అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులు ఉదయం నుంచి నేలపైనే పడుకొని అవస్థలు పడుతున్నారు. వారి వెంట కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేకపోవడంతో దయనీయ పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి గేటు ముందే ఇలాంటి పరిస్థితి కనిపిస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వృద్ధులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని కోరుతున్నారు.

— Bommeraboina Hareesh, Warangal

AGRICULTURE

శోభనాద్రిపురం IKP మార్కెట్‌లో ధాన్య కాంటాలు ఆలస్యం, రైతుల ఆందోళన పెరుగుతోంది



శోభనాద్రిపురం IKP మార్కెట్‌లో ధాన్యాన్ని అమ్మడానికి రైతులు తీసుకువచ్చి, కాంటాలు ప్రారంభం కాకపోవడంతో చెల్లింపులు అందకపోవడం ఆందోళనకు కారణమైంది. రైతులు పండించిన ధాన్యానికి విలువ ఎప్పుడు పొందుతారు, న్యాయం ఎప్పుడు జరుగుతుంది అనే ప్రశ్నలు పెరుగుతున్నాయి.

కాంటాలు ప్రారంభం కాని పరిస్థితిలో, రైతులకు ధాన్యం అమ్మిన డబ్బు చేతికి రాలేదు. అదనంగా, యాసంగి పంట పెట్టుబడుల కోసం కూడా రైతులు నిరీక్షణలో ఉన్నారు. ప్రైవేట్ మిల్లర్లకు తక్కువ ధరకు ధాన్యం అమ్మాల్సి వస్తే, రైతులకు నష్టమే మిగిలే పరిస్థితి ఏర్పడుతుంది.

రైతుల ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులను కాంటాలు తక్షణమే ప్రారంభించి, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. అలాగే, IKP మార్కెట్‌లోని సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలి అని అభ్యర్థించారు.

రైతు పండిస్తేనే సమాజానికి అన్నం, కానీ వ్యవస్థ వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తే అది వైఫల్యం. ఈ నేపథ్యంలో, రైతుల గొంతుకకు మద్దతు ఇవ్వడం, వ్యవస్థలో న్యాయాన్ని పునరుద్ధరించడం అవసరం.

— JANGILI NAGARAJU

ఇబ్బందులు.. కలెక్టర్ చొరవతో నూతన పాఠశాల భవనం.. తాజాగా బెంచీల ఏర్పాటు



పాలవాగు పాఠశాలలో విద్యార్థులకు బెంచీల ఏర్పాటు

సిరికొండ: మండలంలోని పాలవాగు గ్రామ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం కాంప్లెక్స్ హెచ్ఎం సిడాం లాల్ సావ్ ఆధ్వర్యంలో నూతన బెంచీలను ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకునేందుకు అవకాశం కలిగింది.

గత మూడు దశాబ్దాలుగా పాలవాగు గ్రామంలో సరైన పాఠశాల భవనం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాల భవనం లేకపోవడంతో విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగించేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను గుర్తించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక చొరవ తీసుకోవడంతో గ్రామంలో నూతన పాఠశాల భవనం నిర్మాణం పూర్తయింది. ఇటీవల కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా నూతన భవనం ప్రారంభం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

ఒకప్పుడు సరైన భవనం కోసం ఎదురుచూసిన పాఠశాలకు ఇప్పుడు నూతన భవనంతో పాటు అవసరమైన సదుపాయాలు క్రమంగా అందుబాటులోకి వస్తున్నాయి. తాజాగా బెంచీల ఏర్పాటు కూడా పూర్తికావడంతో విద్యార్థులకు చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడింది. తరగతి గదుల్లో బెంచీలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు నేలపై కూర్చునే ఇబ్బందులు తప్పనున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరింత దోహదపడుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాలలో బెంచీలను ఏర్పాటు చేయించిన కాంప్లెక్స్ హెచ్ఎం సిడాం లాల్ సావ్‌ను గ్రామ ప్రజలు అభినందించారు.

గత 30 ఏళ్లుగా పాఠశాల భవనం కోసం ఎదురుచూసిన గ్రామానికి నూతన భవనం అందుబాటులోకి రావడం, తాజాగా బెంచీలు ఏర్పాటు కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్, ఇతర అవసరమైన మౌలిక వసతులు కూడా కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు మరింత బాటలు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

— M.SHIVA KUMAR

ఫకీర్ నాయక్ తండాలో పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



సిరికొండ మండలం ఫకీర్ నాయక్ తండాలో కొత్తగా పెన్షన్ మంజూరైన లబ్ధిదారులకు సర్పంచ్ రాథోడ్ సరోజ బాయ్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రతిమబాయి, నాయక్, తారా సింగ్, కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు. కొత్తగా పెన్షన్ మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

— M.SHIVA KUMAR



ఆదిలాబాద్ జిల్లాలో ఉద్యోగాలు

ఆదిలాబాద్లోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీలో అతిథి అధ్యాపకుల పోస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ITDA PO మంద మకరందు తెలిపారు. తెలుగు, ఫిజిక్స్ గెస్ట్ డిగ్రీ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 50% మార్కులతో PG, NET/SET/Ph.D. అర్హత ఉండాలి. ఈనెల 27లోపు ITDAలో దరఖాస్తులు సమర్పించాలి. వివరాలకు RCO, ITDA ఉట్నూర్ కార్యాలయంలో సంప్రదించాలి.

— M.SHIVA KUMAR

బీడీ కార్మికులు, వృద్ధులకు వెంటనే పెన్షన్లు అందించాలి: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



రూ.200 పెన్షన్‌ను రూ.2,016కు పెంచిన ఘనత కేసీఆర్‌దే

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పాలనలో రూ.200గా ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం రూ.2,016కు పెంచిందన్నారు. ఎన్నికల సమయంలో రూ.4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500, స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చాలన్నారు.

మహిళల అభివృద్ధి గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం బీడీ కార్మికులకు ఎందుకు పెన్షన్లు అందించడం లేదని ప్రశ్నించారు. ప్రచారాలకు, ఫ్లకార్డులకు పరిమితం కాకుండా బీడీ కార్మికులు, వృద్ధులకు తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

LOCAL

YCP మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి యిండుగపల్లి బలరామకృష్ణ, ఇందిరమ్మ కాలనీలో రేషన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు హామీ



YCP మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి యిండుగపల్లి బలరామకృష్ణ, ఇందిరమ్మ కాలనీలో రేషన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయాలని హామీ ఇచ్చారు.

శనివారం తణుకులోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

స్థానికులు రేషన్ తెచ్చుకునేందుకు 4 కి.మీ. వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

YCP ప్రతిపాదన ప్రకారం, కేంద్రం ఏర్పాటు ద్వారా రేషన్ పంపిణీ సౌలభ్యంగా అవుతుంది.

POLITICS

పశ్చిమగోదావరి జిల్లాలో కూటమి అభ్యర్థి ఎంపికపై అసంతృప్తి పెరుగుతోంది



పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన కూటమి అభ్యర్థి ఎంపిక ప్రక్రియపై అసంతృప్తి జ్వాలలు వెలిగాయి. జడ్పీ (JDP) ఛైర్మన్ అభ్యర్థి ఎంపికను కేంద్రంగా తీసుకుని, స్థానిక రాజకీయ శ్రేణుల్లో విభేదాలు పెరిగాయి.

యూసీపీ (YCP) నుంచి జనసేనలో చేరిన పీవీఎల్ (PVL) నరసింహరాజుకు అభ్యర్థిత్వం దక్కుతుందని ప్రచారం జరిగింది. అయితే, రాష్ట్ర స్థాయి ఒప్పందాల భాగంగా, టిడీపీ (TDP) సీనియర్ నేత ఇందుకూరి రామకృష్ణరాజును అభ్యర్థిగా ఎంపిక చేయడంతో, పీవీఎల్ ఆశలు ఆవిరై, శ్రేణుల్లో అసంతృప్తి పెరిగింది.

ఈ అభ్యర్థి ఎంపిక నిర్ణయం, కూటమి అంతర్గత సమతుల్యాన్ని ప్రభావితం చేస్తుందని, తదుపరి రాజకీయ చర్చలు, ఎంపికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

— Mantha Bhanuprakash

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం : పంట మార్పిడిపై మొగ్గు చూపుతున్న రైతులు..



పెద్దవంగర : పంట మార్పిడిపై మొగ్గు చూపుతున్న రైతులు!

జిల్లాలో పత్తి పంట అనంతరం రైతులు రెండో పంట సాగుకు మొగ్గు చూపుతున్నారు. అధికంగా మొక్కజొన్న సాగు చేస్తుండగా, మరికొందరు కూరగాయల వైపు అడుగులు వేస్తున్నారు. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలు మారుస్తున్నారు. అయితే కరవు నేపథ్యంలో రైతులు ఆచి, తూచి అడుగు వేయాలని ప్రభుత్వ అధికారులు హెచ్చరిస్తున్నారు..

— Bommeraboina Hareesh, Warangal

ఖరారుకు కసరత్తు శాండీకోరిలో ఇళ్లు, కట్టడాల కొలతలు.. విలువల నమోదు



అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు కారణంగా ప్రభావితమయ్యే కుటుంబాలకు పరిహారం నిర్ణయించే దిశగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గూడెంకొత్తవీధి మండలం శాండీకోరి గ్రామంలో ప్రాజెక్టు అలైన్‌మెంట్ పరిధిలోకి వచ్చే ఇళ్లు, ఇతర నిర్మాణాలను వివిధ శాఖల ఇంజినీర్లు పరిశీలించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్లు నిర్మాణాల వివరాలు సేకరించి వాటి విలువలను నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాల విలువలను అంచనా వేసి నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మదింపు ఆధారంగా నిర్వాసిత కుటుంబాలకు అందించాల్సిన పరిహారం నిర్ణయించనున్నారు.

— Reporter Lammasingi Raju

ఓటర్లకు స్లిప్పుల చేరవేతపై ప్రత్యేక దృష్టి 188 పోలింగ్ కేంద్రాల్లో పంపిణీ వేగవంతం చేయాలి: తహసీల్దార్ అన్నాజీరావు



ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు బూత్ లెవల్ అధికారులకు సూచించారు. గూడెంకొత్తవీధి మండలంలోని 188 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన స్లిప్పులను ఇప్పటికే బీఎల్వోలకు అందజేసినట్లు వెల్లడించారు. మంగళవారం సాయంత్రంలోగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లందరికీ స్లిప్పులు అందించాలని, పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. ఇంకా స్లిప్పులు అందని ఓటర్లు, స్థానిక నాయకులు తమ పంచాయతీ పరిధిలోని బీఎల్వోలను సంప్రదించి వాటిని పొందాలని తహసీల్దార్ కోరారు.

— Reporter Lammasingi Raju

దామనపల్లిలో కాసులమ్మకు మద్దతుగా చంటిబాబు ప్రచారం నల్లబెల్లి ఓటర్లను కలిసి అభ్యర్థికి ఓటేయాలని విజ్ఞప్తి



దామనపల్లి పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వంతల కాసులమ్మ తరఫున ఆమె భర్త, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు నల్లబెల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని ఓటర్లను కలిసి కాసులమ్మకు అవకాశం కల్పించాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని చంటిబాబు తెలిపారు. ప్రజలతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. కాసులమ్మను గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధూపం వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు.



ఎర్రకోట గ్రామానికి చెందిన ధూపం ఆంజనేయులు గారి కుమార్తె చిరంజీవి ధూపం మహాలక్ష్మి మరియు విభూతి రమేష్ గారి వివాహ మహోత్సవం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా జరిగింది.ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులు ధూపం మహాలక్ష్మి, విభూతి రమేష్‌లను ఆశీర్వదించారుఈ సందర్భంగా నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలత అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ తన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో కుటుంబ సభ్యులు బంధువులు, గ్రామ పెద్దలు, అభిమానులు, ఆత్మీయులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు!

— బోయ రాజు

రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సంఘ భవనం ప్రారంభం



మహిళల అభివృద్ధికి కృషి చేస్తా: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్: మండలంలోని కొల్హారి గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాయింట్ కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం భవన ఆవరణలో మొక్క నాటి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల ఐక్యత ఎంతో ముఖ్యమని, గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో, గ్రామ సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

పథకం ప్రారంభం



సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా జీవిత బీమా పథకాన్ని శుక్రవారం సిరికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీఓ ఫణీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి రేషన్ కార్డు కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అరవింద్, ఎంపీడీఓ సంతోష్, ఎంపీఓ, సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, ఎస్‌కే ఇమామ్, రంజాన్, బియ్యాల రాజేష్, ఆర్ఐ రాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

LOCAL

అక్వాన్ తుఫాన్: విశాఖపట్టణం 170 కి.మీ దూరంలో, గోపాల్పూర్ సమీపంలో తీరం దాటనుంది



అక్వాన్ తుఫాన్ ప్రస్తుతం విశాఖపట్టణం నుండి 170 కి.మీ దూరంలో, నరసాపురం నుండి 370 కి.మీ దూరంలో ఉంది, గంటకు 21 కి.మీ వేగంతో ప్రయాణిస్తోంది. ఈ తుఫాన్ గోపాల్పూర్ సమీపంలో తీరం దాటే అవకాశముంది.

వాతావరణ శాఖ ప్రకారం, తుఫాన్ ప్రస్తుతం విశాఖపట్టణం నుండి 170 కి.మీ దూరంలో ఉంది, నరసాపురం నుండి 370 కి.మీ దూరంలో ఉంది, గంటకు 21 కి.మీ వేగంతో కదులుతోంది. ఈ వేగం కారణంగా తుఫాన్ త్వరలో గోపాల్పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది.

అధికారులు తెలిపిన ప్రకారం, ఈ తుఫాన్ ప్రభావంతో ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో వర్షపాతం తీవ్రతను పర్యవేక్షించేందుకు వాతావరణ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.

వాతావరణ శాఖ అధికారులు ఈ తుఫాన్ ప్రభావంపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ, అవసరమైతే ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తామని తెలిపారు.

— Mantha Bhanuprakash, Visakhapatnam

POLITICS

తణుకు మున్సిపల్ ఎన్నికల్లో 42 వార్డులపై 26న పోలింగ్, 33వ వార్డులో ఐదు అభ్యర్థులు



తణుకు మున్సిపల్ ఎన్నికల తుది బరిలో 107 మంది అభ్యర్థులు నిలిచారు. మొత్తం 44 వార్డుల్లో 16, 21వ వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనందున, మిగిలిన 42 వార్డులపై ఈ నెల 26న పోలింగ్ జరగనుంది.

నుంచి ఐదుగురు అభ్యర్థుల వరకు పోటీ ఉంది. 33వ వార్డులో ఐదుగురు అభ్యర్థులు అత్యధికంగా నిలిచారు, ఇది ఇతర వార్డుల కంటే ఎక్కువ పోటీని సూచిస్తుంది.

అందువల్ల, మిగిలిన వార్డులలో ఎన్నికల పోటీ ఆసక్తికరంగా మారి, ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయ దృశ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

— Mantha Bhanuprakash

POLITICS

CITU PV Pratap పిలుపు: చలో ఢిల్లీ ఉద్యమంలో తణుకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి



CITU జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసి, కార్మిక సమస్యల పరిష్కారం కోసం "చలో ఢిల్లీ" ఉద్యమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శుక్రవారం తణుకు అన్న క్యాంటీన్ వద్ద "చలో ఢిల్లీ" పోస్టర్లు, బ్యానర్లు ఆవిష్కరించబడ్డాయి, ఇది స్థానిక స్థాయిలో ఉద్యమాన్ని ప్రారంభించడానికి కీలక దశగా నిలిచింది.

ఈ ఉద్యమంలో ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనం నెలకు రూ.42,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పెద్ద హాజరు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఈ విధానాలపై పునఃవిమర్శ అవసరమని CITU బలంగా సూచించింది.

— Mantha Bhanuprakash

నూతన తరగతి గదులను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ: మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమని, విద్యారంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నూతన తరగతి గదులు విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR